# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 293 పేజీలు - 6 శుక్రవారం 13 సెప్టెంబర్ 2024

## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.



## సీతారాం మరణం కార్మిక లోకానికి తీరని లోటు.. కేసీఆర్

తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 12 :సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సంతాపాన్ని ప్రకటించారు. సామ్యవాద భావాలు కలిగిన ఏచూరి, విద్యార్థి నాయకుడిగా, కమ్యూనిస్టు పార్టీకి కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యునిగా అంచలంచలుగా ఎదిగి ప్రజాపక్షం వహించారని.. వారి సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు.సీతారాం ఏచూరి మరణం భారత కార్మిక లోకానికి, లౌకిక వాదానికి తీరని లోటని కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. ఏచూరి మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### సైబరాబాద్ సీపీ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత..

## బీఆర్ఎస్ నేతల అరెస్ట్ !



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 12 : సైబరాబాద్ సీపీ ఆఫీస్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అనుచరులు దాడి చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, పాడి కౌశిక్ రెడ్డి, ఇతర బీఆర్ ఎస్ నేతలు సీపీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు.అయితే ఎమ్మెల్యేలను మాత్రమే లోపలికి అనుమతిస్తామని పోలీసులు కార్యకర్తలను అడ్డుకున్నారు. దీంతో గులాబీ నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. సీపీ లేకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు సిబ్బందికి ఫిర్యాదు లేఖ ఇచ్చారు.కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, లేదంటే కోర్టుకు వెళ్తామని ఏసీపీ, సీఐలను సస్పెండ్ చేయాలని హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### తెలుగువారిలో ఏచూరిది

# ప్రత్యేక స్థానం


**ఏచూరి పోరాటాలు స్ఫూర్తిమంతం: సీఎం రేవంత్ రెడ్డి**

**భౌతిక దేహం ఎయిమ్స్ పరిశోధనలకు అప్పగింత**



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 12 :వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి మరణం పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జాతీయ స్థాయి రాజకీయాల్లోకి ఎదిగిన అతికొద్ది మంది తెలుగువారిలో ఏచూరి ప్రస్థానం ప్రత్యేకమైనదని సీఎం అభిప్రాయపడ్డారు. నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని, ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటన్నారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి, సీతారాం ఏచూరి మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు. సామ్యవాద భావాలు కలిగిన ఏచూరి.. విద్యార్థి నాయకుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, సీపీఎం ప్రధాన కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగి ప్రజాపక్షం వహించారంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఏచూరి మరణం భారత కార్మిక లోకానికి, లౌకిక వాదానికి తీరని లోటన్నారు. ఏచూరి మరణంతో శోకతప్తులైన ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీతారాం ఏచూరిని కోల్పోవడం బాధాకరమని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. దేశ రాజకీయాల్లో ఒక స్థితప్రజ్ఞుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏచూరి కోరిక మేరకు ఆయన భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు అప్పగించనున్నట్లు వెల్లడించారు.దీంతో ఆయన అంత్యక్రియలకు ఆస్కారం లేదు. ఏచూరీ తన భౌతిక కాయాన్ని పరిశోధనల కోసం దానం చేశారు.

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 12 : విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి బకాయిల చెల్లింపుపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో రూ.261 కోట్లు చెల్లించాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఫిర్యాదు చేయడంతో తెలంగాణ డిస్కమ్‌లు విద్యుత్ కొనుగోలు బిడ్‌లో పాల్గొనకుండా నేషనల్ డిస్పాచ్ సెంటర్ అడ్డుకుంది. ఉదయం నుంచి విద్యుత్ కొనుగోలుకు బిడ్లు వేయకుండా పవర్ ఎక్స్ఛేంజీలు నిలిపివేశాయి.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేసింది. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వాన్ని విద్యుత్ బిడ్డింగ్‌కు అనుమతించాలని ఎన్ఎల్‌డీసీని ఆదేశించింది. దీంతో విద్యుత్ కొనుగోలు బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ప్రభుత్వానికి అడ్డంకి తొలగింది.

## రాహుల్ వ్యాఖ్యల నుంచి దృష్టి మళ్లించేందుకే భారాస, కాంగ్రెస్‌ల కొత్తనాటకం : కేంద్రమంత్రి



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 12 :కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నుంచి దృష్టి మళ్లించేందుకే భారాస, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొత్త నాటకానికి తెరలేపారని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.దేశవ్యాప్తంగా భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం సాఫీగా సాగుతుందని చెప్పారు. రాంగోపాల్‌పేట్‌లోని పలు వ్యాపార సముదాయాల్లో తిరుగుతూ స్థానికులతో సభ్యత్వ నమోదు చేయించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతు దేశద్రోహ, సంఘవిద్రోహ శక్తులైన ఉగ్రవాద సంస్థలు.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను సమర్థించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద సంస్థలకు, రాహుల్ గాంధీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇటాలియన్ కాంగ్రెస్ పార్టీ అని, రాహుల్ గాంధీ దేశాన్ని వదిలి వెళ్లాలన్నారు . ఆరు గ్యారంటీల నుంచి దృష్టి మళ్లించేందుకే హైడ్రా పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని అన్నారు. పేద ప్రజల విషయంలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని, అప్పట్లో అనుమతులు ఇచ్చిన అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంపై చర్యలు తీసుకోవాలన్నారు.

### 17న ప్రజాపాలన

## దినోత్సవం

**పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఆవిష్కరించనున్న సీఎం**

**ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**



2లో

## విజయవాడకు వెళ్లిన ఉత్తమ్

- సిఎం చంద్రబాబుతో ఉత్తమ్ దంపతుల భేటీ



తొలి అక్షరం/అమరావతి,సెప్టెంబర్ 12 :తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి, ఎమ్మెల్యే పద్మావతి గురువారం అమరావతి లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఈ సందర్భంగా వినాయకుడి విగ్రహాన్ని బహుకరించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. గురువా రం విజయవాడకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెళ్లారు. ఈ తరుణంలోనే.. ఏపీ సిఎం చంద్రబాబు తో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడుతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం మర్యాద పూర్వకమైనది అని చెబుతున్నారు. కానీ వాస్తవం అది కాదని సమాచారం. తన చిన్న నాటి మిత్రుడిని పరామర్శించేందుకు విజయవాడకు తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ..దంపతులు వెళ్లారని సమాచారం. ఇరువురి పలు అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల్లో వరద ప్రభావంపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో తెలంగాణ నీటిపారుదల అంశాలు, , ఇరు రాష్ట్రాల్లో వరద ప్రభావంపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది.ఇంకా ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాల గురించి చర్చించినట్లు సమాచారం.

### ఆ సూత్రాలను పాటించడంలో

# కేంద్రం విఫలం



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 12 :రాష్ట్రాల సమూహమే యూనియన్ అనే సహకార సమాఖ్య స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని, రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు లభించే హక్కుల్ని హరిస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్థికంగా రాష్ట్రాలకు అన్యాయం చేయడమే కాకుండా వాటి అభివృద్ధిని, సంక్షేమాన్ని అడ్డుకునేలా వ్యవహరిస్తున్నదని, ఇది పురోభివృద్ధికి ప్రతిబంధకంగా మారిందన్నారు. తిరువనంతపురంలో గురువారం జరిగిన దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక మంత్రుల కాంక్లేవ్‌కు హాజరైన తెలంగాణ డిప్యూటీ సీఎం (ఆర్థిక మంత్రి బాధ్యతలు కూడా) మాట్లాడుతూ, కేంద్రానికి రాష్ట్రానికి మధ్య ఆర్థిక సంబంధాలు టెక్నికల్ అంశం మాత్రమే కాదని, సమానత్వం, స్వయంప్రతిపత్తి, సమర్ధత సూత్రాల ప్రాతిపదికన రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేయడమని

వివరాలు 2లో

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## - ఢిల్లీ జర్నలిస్టులతో సింఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్12:** జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. .ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టులు న్యూ ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి ని గురువారం కలిశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలకు గాను ఢిల్లీ జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా సీఎం రేవంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయుల ఇండ్లు, హెల్త్ కార్డ్స్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా మీడియా అకాడమీకి రూ. పదికోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థలో జర్నలిస్టులు కీలకమని, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌కు తమ సహకారంఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న 4కిలోల బంగారం పట్టివేత

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:**అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్న ఇద్దరిని డీఆర్ఐ అధికారులు అరెస్ట్ చేశారు. వారి నుంచి దాదాపు 4కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.3 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. కోల్‌కతా నుంచి రోడ్డు మార్గం ద్వారా నగరానికి పసిడిని రహస్యంగా తరలిస్తున్నారన్న సమాచారంతో అధికారులు సోదాలు నిర్వహించారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# ఎస్సీ వర్గీకరణపై కమిటీ ఏర్పాటు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:** ఎస్సీ వర్గీకరణపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఆరుగురు సభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ కో-ఛైర్మన్‌గా మంత్రి దామోదర రాజనర్సింహ, సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం, సీతక్క, ఎంపీ మల్లు రవిని ప్రభుత్వం నియమించింది. ఎస్సీ వర్గీకరణపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, ఈ అంశంతో ముడిపడి ఉన్న అన్ని అంశాలపై కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

# గురుకుల టీచర్లు ఆందోళనకు సిద్ధంకండి

## - టీఎస్‌యూటీఫ్, గురుకుల జేఏసీ పిలుపు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:**న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళనలకు సిద్ధంకావాలని టీఎస్‌యూటీఎఫ్, గురుకుల జేఏసీ నాయకులు గురుకుల ఉద్యోగులు, టీచర్లకు పిలుపునిచ్చాయి. టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి, గురుకుల జేఏసీ అధ్యక్షుడు మామిడి నారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మధుసూదన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే జనార్దన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురుకులాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు బోధించాలని ప్రభుత్వం ఆశాస్త్రీయంగా జీవో నంబర్‌ను 16ను విడుదల చేసిందని ఆక్షేపించారు. దీంతో 30వేల మంది ఉద్యోగులు, 6 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులుపడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఆందోళనల నిర్వహణకు కార్యాచరణ రూపొందిస్తున్నామని, గురుకులాల ప్రిన్సిపాళ్లకు గురువారం నోటీసులు సైతం అందించినట్లు స్పష్టం చేశారు.



# ఆ సూత్రాలను పాటించడంలో కేంద్రం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.ఈ సూత్రాలను పాటించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ఫెడరల్ స్ట్రక్చర్‌కు విఘాతం కలిగిస్తున్నదని, రాష్ట్రాల అభివృద్ధిని అడ్డుకుంటున్నదని, అంతిమంగా రాష్ట్రాల మధ్య అనైక్యతకు, అసమానతకు కారణమవుతున్నదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటి పరిధిలో బలంగా ఉండాలన్నది రాజ్యాంగ మౌలిక సూత్రమని, రాష్ట్రాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకునే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్... కేంద్ర అధికారాలను పరిమితం చేశారని డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారని నొక్కిచెప్పారు. అది విఫలమైతే రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చేయడానికి దారితీస్తుందని గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రాల ఆర్థిక అధికారాలను కేంద్రం కబ్జా చేయడంతో అవసరమైనన్ని నిధుల్లేక అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతున్నదని వివరించారు.కేంద్రానికి రాష్ట్రాలు వసూలు చేసి ఇస్తున్న పన్నుల్లో 13వ ఫైనాన్స్ కమిషన్ సమయానికి 32% మాత్రమే రాష్ట్రాలకు డివొల్యూషన్ (పన్నుల వాటా)లో అందేవని, 14వ ఆర్థిక సంఘం దీన్ని 42% కి పెంచడం ద్వారా కాస్త వెసులుబాటు లభించిందన్నారు. కానీ పూర్తి స్థాయిలో న్యాయం లభించలేదని, ఆ 10% పెంపుతో వాస్తవికమైన నిధుల వరద రాష్ట్రాలకు అందడంలేదని నొక్కిచెప్పారు. కారణం కేంద్ర ప్రభుత్వం సెస్, సర్‌చార్జీల పేరుతో వసూళ్ళు చేస్తున్నదని, ఇలా సమకూరిన ఆదాయంలో రాష్ట్రాలకు ఎలాంటి వాటా ఉండడంలేదని, మొత్తం కేంద్రానికే వెళ్ళిపోతున్నాయన్నారు. దేశ మొత్తం జీడీపీలో ఈ రూపంలో అందుతున్న ఆదాయం దాదాపు 28% అని పేర్కొన్నారు. సెస్, సర్‌చార్జీలు తాత్కాలికమేనని కేంద్రం చెప్తున్నా మరో రూపంలో ఏటేటా శాశ్వత ప్రాతిపదికన అమలు చేస్తూ ఉన్నదన్నారు.దీనికి తోడు రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం చెల్లింపులోనూ కేంద్రం తాత్సారం చేస్తున్నదని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో రూపొందించుకున్న అంచనాలకు అనుగుణంగా సకాలంలో అందకపోవడంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల సంకటం ఏర్పడుతున్నదన్నారు. దక్షిణాది రాష్ట్రాలు జనాభా రీత్యా 19% ఉన్నప్పటికీ మొత్తం జీడీపీలో 30% వాటాను అందిస్తున్నాయని, కానీ డివొల్యూషన్ ద్వారా 21% (11వ ఆర్థిక సంఘం) అందితే 15వ ఆర్థిక సంఘం నాటికి 15.8% మాత్రమే అందుతున్నదన్నారు. జనాభా నియంత్రణకు కేంద్రం ఇచ్చిన ఆదేశాలను సమర్ధవంతంగా అమలు చేసినందుకు ప్రోత్సాహం లభించడానికి బదులుగా ఆర్థిక నిధుల విడుదలకు జనాభా లెక్కలను (2011నాటి) ప్రామాణికంగా తీసుకోవడంతో కోత పడినట్లయిందన్నారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్రాలకు ఇస్తున్న నిధులకు దేశమంతా ఒకే ఫార్ములాను రూపొందించడంతో రాష్ట్రాల్లోని ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేయడంలో చిక్కులు వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఇస్తున్న రూ. 4.80 లక్షల కోట్లలో ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు అందే నిధులు మూడవ వంతు (రూ. 1.32 లక్షల కోట్లు)గానే ఉన్నాయన్నారు. ఇంకోవైపు రాష్ట్రాలు తీసుకునే అప్పుల విషయంలోనూ కేంద్రం జోక్యం చేసుకుని పరిమితుల ఆంక్షలు విధిస్తున్నదని, కానీ కేంద్రం మాత్రం యధేచ్ఛగా అప్పులు తీసుకుంటున్నదన్నారు. మరోవైపు పార్లమెంటు నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియకు కూడా 2011 జనాభా లెక్కలనే ప్రామాణికంగా తీసుకుంటున్నందున జనాభా నియంత్ర (ఫ్యామిలీ ప్లానింగ్)ను సమర్ధవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గి పార్లమెంటులో గొంతు వినిపించలేని పరిస్థితి నెలకొన్నదని వ్యాఖ్యానించారు.వీటన్నింటి నేపథ్యంలో రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50% అందాలని, జీడీపీలో ఆయా రాష్ట్రాల కంట్రిబ్యూషన్‌కు తగిన నిష్పత్తి ప్రకారం ఇవ్వాలని, కేంద్రం ప్రస్తుతం వసూలు చేస్తున్న సెస్, సర్‌చార్జీల విషయంలో రాష్ట్రాలకూ వాటా ఇచ్చేలా మార్పులు జరగాలని, రాష్ట్రాలు తీసుకునే రుణాలపై కేంద్ర పరిమితులను ఎత్తివేసి స్వయంప్రతిపత్తి కల్పించాలని, నియోజకవర్గాల డీలిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాలకు పొలిటికల్ వాయిస్ ఉండేలా నిబంధనలను, గైడ్‌లైన్స్ మార్చాలని, ఆర్థిక అంశాల్లో సహకార సమాఖ్య స్ఫూర్తిని అక్షరాలా కేంద్రం అమలు చేయాలని అన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి ఇదే తరహా అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో 16వ ఆర్థిక సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి ఈ కాంక్లేవ్‌లో చేసిన తీర్మానాన్ని పంపాలన్న నిర్ణయం జరిగింది.

# కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నేతలు దాడి దారుణం

## - కొంతకాలంగా కైశిక్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్

## - ఇది ముమ్మాటికీ హత్యాయత్నమే అన్న కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:**బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నేతలు దాడి చేయటాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఒక ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి హత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నారంటే రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచి పోలీసుల సాయంతో అరికెపూడి గాంధీ అనుచరులు రెచ్చిపోయి దాడులకు పాల్పడటమేమిటని అన్నారు. రాష్ట్రాన్ని ఫ్యాక్షనిజం, రౌడీయిజానికి అడ్డాగా మార్చేస్తుండటం చూస్తుంటే బాధేస్తుందని అన్నారు. ఇది కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించిన దాడేనని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. త కొన్ని రోజులుగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన



ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిని ఈ ప్రభుత్వం టార్గెట్ చేసిందని అన్నారు. కావాలనే తనపై అక్రమ కేసులు, హత్యాయత్నాలకు పాల్పడి బెదిరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉడుత ఊపులకు బీఆర్ఎస్ బెదరదని కేటీఆర్ స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డిని చంపే కుట్ర చేస్తున్నారని ఆయనకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్తానన్న కౌశిక్ రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచిన పోలీసులు.. అరికెపూడి గాంధీని మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చేందుకు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. వందల మంది రౌడీలు కోడిగుడ్లు, రాళ్లతో దాడులు చేశారంటే పక్కా ముందస్తుగా ఎ÷-లాన్ చేసే ఈ దాడి చేశారని కేటీఆర్ అన్నారు. పూర్తిగా ప్రభుత్వం, పోలీసుల సహకారంతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఇలాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చూస్తుంటే జాలేస్తోందని అన్నారు.

# 17న ప్రజాపాలన దినోత్సవం

## - పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఆవిష్కరించనున్న సిఎం

## - ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:**తెలంగాణ విమోచన దినం..సందర్భంగా ఈనెల 17వ తేదీన నిర్వహించే ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉదయం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లపై అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షించారు. ప్రజా పాలన దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అక్కడ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సి.ఎస్. ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆహ్వానితుల వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, పీఏ సిస్టం, భద్రతా తదితర ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. 17న గణెళిష్ నిమజ్జనం ఉన్నందున ఈ సమావేశానికి హాజరయ్యే వారికి ట్రాఫిక్ నియంత్రణ, తగు మార్గాలను ముందస్తుగా తెలియచేయాలని నగర పోలీసు అధికారులకు సూచించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలు, పర్యాటక భవనాలను విధ్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సి.వీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, ఁ÷ర్ సర్వీసులు డీజీ నాగి రెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంత రావు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు

## - ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది

## - ఘాటుగా విమర్శలు గుప్పించిన రాహుల్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్12:** బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నా ఆ పార్టీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని లోక్‌సభపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో ట్రైనీ ఆర్మీ మహిళపై జరిగిన అత్యాచార ఘటనను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ట్రైనీ ఆర్మీ అధికారులపై దాడి, వారి స్నేహితురాలిపై అత్యాచారం సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో శాంతిభద్రలు కరవయ్యాయి. మహిళలపై రోజురోజుకు పెరుగుతోన్న నేరాలపట్ల బీజేపీ ప్రదర్శిస్తోన్న ప్రతికూల వైఖరి ఆందోళన కలిగిస్తోంది. అధికార యంత్రాంగం వైఫల్యం వల్లే నేరస్థులు ఇలాంటి పనులకు పూనుకుంటు న్నారు. ఈ నేరాలు అమ్మాయిల స్వేచ్ఛ, ఆకాంక్షలకు అడ్డంకిగా మారతాయి. దేశ జనాభాలో సగ భాగమైన ఆడపిల్లలపై ఇలాంటి ఘటనలు జరుగుతున్నా.. ఇంకా ఎంతకాలం కళ్లుమూసుకొని ఉంటారని రాహుల్ ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆర్మీ అధికారులు మోవ్ ఆర్మీ కాలేజీలో శిక్షణ పొందుతున్నారు. అధికారులు ఇద్దరూ మధ్యాహ్న సమయంలో మహిళా స్నేహితులతో కలిసి ఛోటీ జామ్‌లోని ఫైరిరగ్ రేంజ్‌కు వెళ్లారు. అయితే వారిని అకస్మాత్తుగా 8 మంది వ్యక్తులు పిస్టల్స్, కత్తులు, కర్రలతో చుట్టుముట్టారు. డబ్బు, నగలు, వస్తువులు దోచుకోవడానికి వచ్చిన దుండగులు ఇద్దరు ట్రైనీ అధికారులను దారుణంగా కొట్టారు. ఒక ఆఫీసర్‌ని, ఒక మహిళను బందీలుగా మార్చుకున్న దుండగులు.. మరో అధికారిని, ఒక మహిళను వదిలిపెట్టి రూ.10 లక్షలు తీసుకొచ్చి బందీలుగా ఉన్నవారిని విడిపించుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో వారి చెర నుంచి బయటపడ్డ ఆర్మీ అధికారి వేగంగా తన ఆర్మీ యూనిట్ వద్దకు వెళ్లి విషయాన్ని కమాండింగ్ అధికారికి చెప్పారు. అదే సమయంలో డయల్-100 ద్వారా పోలీసులకు కూడా సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన పోలీసులు, సైనిక అధికారులు ఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు. అయితే వాహనాలను ముందుగానే గమనించిన దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. బాధితులు నలుగురినీ వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు ఆర్మీ అధికారులకు గాయాలు అయ్యాయని వైద్యులు తెలిపారు. ఒక మహిళపై అత్యాచారం జరిగినట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయినట్టు బద్గొండ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ లోకేంద్ర సింగ్ హిరోర్ చెప్పారు.



## విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్12:** నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజిపేట మండలం 62 వ డివిజన్ విష్ణుపురి కాలనిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శ్వేతర్కా గణపతిని దర్శకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు.ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఎమ్మెల్యే గారిని ఆశీర్వదించి, సత్కరించారు.అనంతరం 63వ డివిజన్ బృందవాన్ కాలనీ, 47వ డివిజన్ బాపూజీ నగర్ లలో కొలువుదీరిన గణపతి స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజ చేసి,మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులకు భోజనం వడ్డించారు.

## మహా అన్నదాన కార్యక్రమం



**తొలి అక్షరం/నరసింహులపేట,సెప్టెంబర్12:** మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు బజార్ విఘ్నేశ్వర మండపాలలో యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి దాతల సహకారంతో సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికిముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్ హాజరై అన్నదానం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ యూత్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేయడం నాకు చాలా ఆనందంగా ఉన్నదని ఆయన అన్నారు.గురువారం మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు బజారులో విఘ్నేశ్వర మండపంలో సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు.భక్తుల సహకారంతో ఇచ్చిన కూరగాయలు నిత్యసర వస్తువులు దాతలు ఇవ్వడంతో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు బజారులో యూత్ సభ్యులు, గౌని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బృందాలను కలిసి వినతి పత్రం ఇచ్చిన భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్12:** తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా ఖమ్మం వరద బాధితుల సహాయార్థం కేంద్ర ప్రభుత్వం తరుపున పరిశీలన కోసం ఖమ్మం విచ్చేసిన నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సలహాదారుడు మరియు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ కల్నల్ ప్రతాప్ సింగ్ గారి బృందాన్ని కలిసిన ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గెంటల విద్యాసాగర్ రావు గారు వారిని కలిసి ఖమ్మం జిల్లా రైతుల సమస్యలు వరద బాధితుల సమస్యలపై మెమొరాండం ఇవ్వడం జరిగింది. జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రవి రాథోడ్ ప్రధాన కార్యదర్శి జాటోత్ మోహన్ త్రీ టౌన్ జనరల్ సెక్రటరీ అంకత్ పాపారావు దార్ల శంకర్ గౌడ్ కలిసి వినతి పత్రం అందజేశారు.


## డీజే యూనియన్ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నుక

**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్ 12:** దంతాలపల్లి మండలంలో కొత్తగా డీజే యూనియన్ ప్రారంభించడం జరిగింది. యూనియన్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షుని ఉపాధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా సెగ్గెం నరేష్, ఉపాధ్యక్షుడిగా పులుగుజ్జ ప్రశాంత్ని ఎన్నుకోవడం జరిగింది.డీజే యూనియన్ సభ్యులు భారత్, సాయి, బాలాజీ, సందీప్, అర్జున్ మరియు సెగ్గెం గణేష్ పాల్గొనడం జరిగింది.



## ఆర్ఎస్ ప్లాజా గణేషుడిని దర్శించుకున్న ధర్మార్జున్ రెడ్డి (లాయర్)

- తెలంగాణ రాష్ట్ర జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సత్తిరెడ్డి





**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్12:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో రేసు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్ఎస్ ప్లాజా నందు బడ గణేషుడిని ప్రతిష్టించడం జరిగింది.నాటి నుంచి నేటి వరకు గణేశుడికి భక్తితో భక్తులు పూజలు చేయడం మొదలుపెట్టారు వినాయకుడిని దర్శించుకుని ఆయన ఆశీస్సులు పొందడానికి తెలంగాణ రాష్ట్ర జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ రెడ్డి లాయర్ సూర్యాపేట నుండి ప్రత్యేకంగా విచ్చేశారు దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలా ఘనంగా గణేషుడిని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా చాలా గొప్పగా వినాయకుడిని ప్రతిష్టింపజేసినందుకు సత్తిరెడ్డిని అలాగే కమిటీ సభ్యులను కూడా అభినందించారు.ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలు

- సిసి కెమెరాల పర్యవేక్షణ లో గణేష్ శోభయాత్ర
- జిల్లా వ్యాప్తంగా 1706 గణేష్ విగ్రహాల ఏర్పాటు
- ఇటీవల కురిసిన వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు చెరువులు
- కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలి
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్12:** గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కోరారు.పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు,స్థానిక గజ ఈతగాళ్ళ ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు.ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు.చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.

## గ్రామలలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్12:** జిల్లాలో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో దెబ్బతిన్న గ్రామలలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఆదేశాల మేరకు దుబ్బ గడ్డ తండ, మోదుగు గడ్డ తండా, పి.నర్మదా, జడ్పీ సీఈఓ ,ములకలపల్లి వరలక్ష్మి జిల్లా వెల్ఫేర్ అధికారిని, ఉల్లేపల్లి మదన్ మోహన్ రాజు, డిఆర్డిఓ, సీతారాంతండా, బాలీని ధర్మారం, వెంకటేశ్వర్లు, డిసిఓ, రావిరాల జినుగు మరియన్న, ఉద్యానవన అధికారి, లను ప్రత్యేక అధికారులుగా నియమించారు వారు, వరదల రోజు నుండే స్థానిక తహసిల్దార్స్ , ఎంపీడీవోలు, సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తూ ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీ, సానిటేషన్, చేపిస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తాగునీరు, ఆహారం, అందిస్తున్నారు, బాధితుల ఇంటింటి సర్వే నిర్వహించి నివేదికను సిద్ధం చేయడం, వారికి కావలసిన ఇతర వసతులు అన్ని కల్పిస్తూ నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం టెలి కాన్ఫరెన్స్, లు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తూ గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బాధితులకు మనోధైర్యం అందిస్తున్నారు.వరదల కారణంగా కేసముద్రంలో ఆగిన వివిధ రాష్ట్రాలకు వెళ్ళవలసిన ట్రైన్స్ లలో ప్రయాణికులకు ఆహారం, పాలు, ఫుడ్, అందించి సురక్షితంగా వారి వారి స్వస్థలాలకు (60) బస్సుల ద్వారా తరలించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పక్కా ప్రణాళికతో జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతుంది.వరద బాధితులకు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఐటిసి, రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, బిల్డర్స్ అసోసియేషన్, డిఎస్ఆర్ , నిర్వాన్, ఎన్ఎస్ఎస్, కిసాన్ సేవా పరివార్, ఈన్నాడు గ్రూప్స్, ఆర్య వైశ్య సంఘం,ఎన్నారై లు తదితర స్వచ్ఛంద సంస్థలు ఆర్గనైజేషన్ వరద బాధిత ప్రాంతాలలో నిత్యవసర వస్తువులు, ఫుడ్, దుప్పట్లు, పంపిణీ చేస్తూ వారిని ఆదుకుంటున్నాయి.వరదల సమయంలో బాధితుల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా యంత్రాంగం, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, అన్ని విభాగాలు కలిసి ఇప్పటికీ సహాయక చర్యలు, రోడ్ల మరమ్మత్తులు, సానిటేషన్, వైద్య శిబిరాలు, నిర్వహిస్తూ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.వరద బాధితుల సహాయార్థం మరిన్ని స్వచ్ఛంద సంస్థలు, పుర ప్రముఖులు ముందుకు రావాలని, ప్రత్యేక అధికారులు, సిబ్బంది, అందరూ అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ కోరారు.వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు, రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు, వాగుల ప్రమాద పై బాధిత సహాయార్థం జిల్లా కలెక్టరేట్ ఏర్పాటు చేసిన కట్రోల్ రూమ్ (77) ఫోన్ కాల్స్ వచ్చాయి, వాటినీ సంబధిత అధికారులకు పంపి తక్షణ చర్యలు గైకొనడం జరిగింది.వరదల కారణంగా గ్రామాలలో సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులు, పట్టాలు తదితర సర్టిఫికెట్లు కోల్పోయిన వారి వివరాలు సేకరించి, క్రోత్తవి జారీ చేయుటకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు.

## ఆరో రోజు విఘ్నేశ్వర స్వామికి పూజలు భక్తులకు దర్శనం

- పెద్ద ఎత్తున మహిళలు దర్శనం - విగ్రహా దాత బొల్లం రమేష్ బాబు



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్12:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలు గ్రామాలలో యువకులు, కుల సంఘాల నాయకుల భక్తిశ్రద్ధలతో వినాయకుల విగ్రహ ప్రతిష్టన గ్రామాలలో భారీ ఊరేగింపుల మధ్యన గణనాథులు కొలువులు తీరారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రాల తో పాటు పలు విగ్రహాలతో పాటు, రెడ్మీ గా తయారైన భారీ విగ్రహాలను గ్రామాలలో యువత కుల సంఘాల నాయకులు కొనుగోలు చేసుకుని గ్రామాలలో భారీ ఊరేగింపుతో మండపాలలలో వినాయకులను నెలకొల్పారు. మొదటి రోజున, శనివారం ఉదయం నుంచి మండపాల వద్ద మహిళలు, నూతన జంటలు, పిల్లా పాపాలతో గణనాధుని మండపంలో వేదమంత్రాలు మధ్యన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని పూజల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో పిల్లాపాపలతో తిరక్క పూలు, పిండి వంటలు, లడ్డూలు పులిహోర వంటివి వినాయకుడికి పూజలు నిర్వహించి భక్తులకు పంపిణీ చేశారు. గ్రామాలలో పలు వీధులలో పలు సంఘాల నాయకులు వినాయకుల ఏర్పాట్ల కోసం పెద్ద మండపాలు నిర్వహించి భక్తి పూజలతో పాటు, వ్యాచారచన పోటీలు సైతం నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించే గణనాధుని పూజలకు మహిళలు ఉపవాస దీక్షలు చేసి పూజలు కొనసాగించడం పట్ల మండపాల వద్ద కన్నుల పండుగగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మండల కేంద్రంలో చౌరస్తా శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో గురువారం నాటికి ఆరో రోజు చేరుకొని ఉదయం 10 గంటలకు మహిళలుశ్రీ విఘ్నేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నట్లు మహిళలు తెలిపారు శివాలయం అర్చకులు దేవేందర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మహిళలు సిహెచ్ నాగలక్ష్మి. కొండ బత్తిని అనుసూర్య. సిహెచ్ స్వప్న. అనిత. సోమేశ్వరి. అనూషతోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మండల కేంద్రంలో గురు వారం గాంధీ బజార్. మాల ముత్యాలమ్మ గుడి బజార్. పొట్టి శ్రీరాములు చౌరస్తా పలు యూత్ సంఘాల ఆధ్వర్యంలో విఘ్నేశ్వర మండపాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు భక్త బృందం వారు తెలిపారు.

## తెలంగాణ భవన్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి.సైదులు),సెప్టెంబర్12:** తెలంగాణ భవన్ వద్ద భారీ పోలీస్ భద్రతను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య నెలకొన్న ఉద్రిక్తత నేపథ్యంలో.. తెలంగాణ భవన్ వద్ద భారీ సంఖ్యలో పోలీసులను మోహరించారు. కాగా, ఎమ్మెల్యే అరికపూడి గాంధీని కాంగ్రెస్ ప్రభుత్వం పీఏసీ చైర్మన్‌గా ప్రకటించినప్పటి నుంచి విమర్శల పర్వం మొదలైంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి.తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. ఆయన ఇంటిపై కోడి గుడ్లు, టమాటాలు విసిరేశారు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కుర్చీలతో దాడికి దిగారు. ఇంటి అద్దాలను ధ్వంసం చేశారు. సవాళ్లు, ప్రతిసవాళ్ల నడుమ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.. కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి తన అనుచరులతో కలిసి వెళ్లారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయితే గాంధీ అనుచరులు పోలీసులను తోసుకుంటూ ఇంట్లోకి వెళ్లేందుకు యత్నించారు.ఈ క్రమంలో గేటు దూకి కౌశిక్ రెడ్డి ఇంట్లోకి చొచ్చుకెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు.. అక్కడే ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారు. కోడిగుడ్లు, టమాటాలు విసిరేశారు. ఇంటి అద్దాలను కుర్చీలతో ఇంటి అద్దాలను పగులగొట్టారు. పోలీసులపై చేయిచేసుకున్నారు. ఇంత జరుగుతున్నా గాంధీ అనుచరులు, కాంగ్రెస్ గూండాలను పోలీసులు నిలువరించలేకపోవడం గమనార్హం. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు క్యాంప్ ఆఫీస్‌పై దాడి ఘటన మరువక ముందే కౌశిక్ రెడ్డి ఇంట్లో కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించడం విశేషం.

## జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్12:** ఈనెల 28వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని జిల్లా జడ్జి గారు డి.రవీంద్రశర్మ పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లాలోని ఉన్నత పోలీసు అధికారులతో జరిగిన 28 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ మీటింగ్లో జడ్జి మాట్లాడుతూ, జిల్లా కోర్టులో పరిధిలో అన్ని కోర్టులలో కొన్ని వేల కేసులు పెండింగులో ఉన్నాయని, ఈ కేసులన్నింటినీ రెగ్యులర్ కోర్టుల్లో పరిష్కారం పరిష్కారం చేయాలంటే చాలా సంవత్సరాలు పడుతుందని చెప్పారు అందుకని కేసులను రాజీ చేసుకునేందుకు ఇదే మంచి అవకాశమని అదేవిధంగా లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన అన్ని కేసులను రాజీ చేస్తారని, ఈవిదంగా రాజీ రాజీచేసుకోవడమంటే ఇరుపక్షాలు గెలిచినట్లే లెక్క అని, అప్పుడు ఇరుపక్షాలకు కక్షలు కార్పన్యాలు తగ్గి ఇరువురు స్నేహభావంతో మెలగడానికి అవకాశం ఏర్పడుతుందని, అదేవిధంగా ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమను తగ్గించుకున్న వారు అవుతారని జడ్జిగారు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ మరియు సెక్రటరీ అయిన సురేష్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ మహబూబాబాద్ తిరుపతిరావు జిల్లా కోర్ట్ పీపీ చిలుకమారి వెంకటేశ్వర్లు, అదే విధంగా అన్ని పోలీస్ స్టేషన్ల నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్లు, మరియు సబ్ ఇన్స్పెక్టర్లు హాజరై లోక్ అదాలత్ లో పెద్దమొత్తంలో కేసులను రాజీచేసే ప్రయత్నం చేస్తామని అదనపు ఎస్పీ హామీ ఇస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# సమస్యల కోసం కార్యాలయం రావడం కాదు

**- మీ సమస్యల పరిష్కారానికి నేనే నేరుగా డివిజన్లకి వస్తున్నా... - న్యూ శాయంపేటకి మహర్దశ - 2కోట్లతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్న ఎమ్మెల్యే తక్షణమే అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజా ప్రతినిధులతో కలిసి నివేదికలు అందించాలని ఆదేశాలు జారీ వార్డు పర్యటనలో భాగంగా 31వ డివిజన్లో ఎమ్మెల్యే, మేయర్ విస్తృత పర్యటన**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్12:** రోడ్డు వెడల్పులో ప్రజలందరూ సహకరించాలి... సెంటర్ లైటింగ్ సిస్టంతో ప్రధాన రోడ్డు సుందరికరణ పనులు న్యూ శాయంపేట మరియు కాజీపేట ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయడం జరుగుతుంది.పర్యటనలో అంతర్గత సిసి రోడ్ నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే మేయర్. రూ.168,500 ల విలువగల సీఎం సహాయానిది చెక్కులను లబ్ధిదారులకు అందించారు.పశ్చిమ నియోజవర్గంలో ఉన్న ప్రతి డివిజన్లోని ఒక్కొక్క డివిజన్ క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఉన్నతాధికారులతో కలిసి 31వ డివిజన్ న్యూ శాయంపేటలో ఎమ్మెల్యే పర్యటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం రాకముందు నియోజకవర్గంలో ప్రతి డివిజన్ లలో పాదయాత్ర చేసినప్పుడు నా దృష్టికి వచ్చిన ప్రతి ఇబ్బందులను, కష్టాలను పరిష్కరించే దిశగా ఈ పర్యటన ఉంటుందని తెలియజేశారు. గత ప్రభుత్వ పాలకుల చేతుల వెనుబడిన న్యూ శాయంపేటను అభివృద్ధి చేయడం కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి,సిడిఎఫ్ నుంచి దాదాపు 2 కోట్ల నిధులను కేటాయించనని గుర్తు చేశారు.ఈ నిధులతో రోడ్లు,సైడ్ డ్రైనేజ్ వ్యవస్థను మరింత మెరుగు పరిచే విధంగా ప్రణాళికలు రూపొందిచాలని అధికారులకు ఆదేశించారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో స్థానిక ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని అందరు సమిష్టి కృషితో అభివృద్ధిలో అందరు కలిసి కట్టుగా వారం రోజులలో ఇంటి ముందు నిర్మానాలని స్వచ్ఛదంగా తొలగించాలని కోరారు.సుజిత్ నగర్ వార్డులో పరిశీలించారు కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని కాలానివాసులకు హామీ ఇచ్చారు.డివిజన్ పర్యటనలో భాగంగా న్యూ శాయంపేట కి చెందిన బి.యాదగిరి (60,000),జి సమ్మయ్య (27,000),ప్రకాశం (21,500),%ా%. సాంబయ్య (60,000) లకు మొత్తంగా రూ. 168,500 ల సీఎం సహాయానిది చెక్కులను నేరుగా లబ్దిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధిలో మహిళ స్వయం సంఘాల పాత్ర చాల ముఖ్యం

**- ఐకెపి అమ్మాపురము క్లస్టర్ కొ-ఆర్డినేటర్-(సిసి) ఉమారాణి**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్12:** పేదరిక నిర్మూలన సంస్థ (సెల్ఫ్) గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా గడిచిన ముప్పై హేండ్లు గా మహిళ లు అన్ని రంగాల లో అభివృద్ధి చెందాలని ప్రధానం గా పొదుపు సంఘాలు కేంద్రం గా ఉద్యమం ప్రారంభించిన ప్రతి గ్రామము లో ప్రతి ఇంట్లో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి మహిళ లు ఉన్నత స్థాయి కి ఎదటానికి ఎంతో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.వ్యవసాయ అభివృద్ధి,కుటుంబ సంక్షేమం,స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు,తదితర అంశాల పై గ్రామైఖ్య సంఘంలు ఫోకస్ చేస్తున్నాయి.గ్రామ స్థాయి లో ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు మహిళ ల భాగస్వామ్యం పెరుగు తుంది.అన్ని రంగాల లో క్రియా శీలకం గా పని చేసే అవకాశం స్త్రీల కు రా బోతుంది,ఐక్యమత్యం తో ముందుకు పోవాలని ఈ సందర్భం గా కోరారు.కార్యక్రమము లో విఓఎ బొమ్మగాని రాధిక సంఘం అధ్యక్షురాలు కార్యదర్శి,కోశాధికారి ఆయా పొదుపు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో శాంతిభద్రతలు ఉన్నట్టా లేనట్టా..?

**- సీఎం ప్రోత్బలంతోనే ప్రతిపక్ష ఎమ్మెల్యే నివాసంపై దాడిని ఖండిస్తున్న**

**- తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో శాంతిభద్రతలో ఉన్నట్టా లేనట్టా**

**- రాజధాని నగరం నడిబొడ్డున బిఆర్ఎస్ పార్టీ భవన్ పై దాడి**

**- కేసముద్రం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్12:** తీవ్ర ఆరోపణలు గడచిన తొమ్మిది సంవత్సరాలలో మాజీ సీఎం కేసీఆర్ హయాంలో ఏ ఒక్క మత ఘర్షణ లేకుండా ఎలాంటి గొడవలు గుండాయిజం హత్యా రాజకీయాలు లేకుండా సురక్షితమైన రాష్ట్రంగా రూపాంతరం చెందటట్లు నిర్మాణం చేస్తే, తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో శాంతిభద్రతలో ఉన్నట్టా లేనట్టా అనే సందేహం ప్రజల్లో నెలకొనే పరిస్థితి ఏర్పడిందని దీనికి, సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని కేసముద్రం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. గురువారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. రాజధాని నగరం నడిబొడ్డున బిఆర్ఎస్ పార్టీ భవన్ పై దాడి చేయడాన్ని విపక్ష ఎమ్మెల్యే పై ఆయన నివాసం పై రాళ్లతో కోడిగుడ్లతో టమాటాలతో దాడిని ఖండిస్తున్నట్లు చెప్పారు దాడుల సంస్కృతి సరికాదని మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో సుఖశాంతులతో వికసించిన తెలంగాణ రాష్ట్రం నేడు హత్యలు, దాడుల పరంపరతో కకా వికలంగా మారడం కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యమే అని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి అనుమతి ఇచ్చి, పోలీసులు గాంధీ కాన్వాయ్ కి రక్షణ కవచంలా మారి, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ఇంట్లో నుంచి బయటికి రాకుండా నిర్బంధించడం, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగునా అని ప్రశ్నించారు. హోంశాఖ తన వద్ద పెట్టుకొని ఎమ్మెల్యేల అనర్హత పై పోరాడుతున్న కౌశిక్ రెడ్డి పై దాడులు చేయించే సంస్కృతి సరి కాదని హితువు పలికారు. పోలీసుల తీరు విపక్ష ఎమ్మెల్యేపై తెలంగాణ భవన్ భద్రతపై ఓ రకంగా ఉంటే అధికార పార్టీలో చేరిన అరికెపూడి గాంధీకి ఆయన అనుచరులకు రక్షణ కవచంలా పోలీసులు మారడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కౌశిక్ నివాసంలోకి దూసుకొచ్చి తెలంగాణ భవన్లోకి దూసుకొచ్చి రాళ్లతో కోడి గుడ్లతో టమాటాల తో దాడి చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం అంటే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అరికెపూడి గాంధీ అనుచరులకు వెన్నుదన్నుగా ఉన్నట్టేనని ఆరోపించారు. దాడుల సంస్కృతి సరికాదని ప్రజాస్వామ్య యుతమైన తెలంగాణ నిర్మాణంలో భాగంగా ఒక మంచి వాతావరణంలో రాజకీయాలు ఉండాలే కానీ, ప్రభుత్వానికి ఓపిక ఉండాలి కానీ, దాడుల సంస్కృతి రూపుమాపాలని లేకుంటే తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# వార్డు గ్రహీతలను సన్మానిస్తున్న వడుప్సా వరంగల్ జోన్ కార్యవర్గం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), సెప్టెంబర్12:** గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వడుప్సా వరంగల్ జోన్ కు చెందిన కరస్పాండెంట్లు పంచకం నర్సయ్య (అరవింద పబ్లిక్ స్కూల్, రంగశాయిపేట), చాందిని బేగం (సన్ ఫ్లవర్ హై స్కూల్, కొత్తవాడ), సెగ్గోజు రాజేష్ ఖన్నా (విజ్ఞాన భారతి హై స్కూల్, ఆరెపల్లి) లను వడుప్సా వరంగల్ జోన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు బుధవారం సాయంత్రం నగరంలోని కరీమాబాద్ లో గల వాణి విద్యానికేతన్ హై స్కూల్లో ముగ్గురు కరస్పాండెంట్లను పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గత 20 సంవత్సరముల నుండి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ వారిని ప్రయోజకులను చేయడం జరిగిందని అన్నారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.వడుప్సా వరంగల్ జోన్ ప్రధాన కార్యదర్శి జన్ను విలియం, కోశాధికారి బాలవారి సుధీర్, ముఖ్య సలహాదారు ఎస్ సుధాకర్, సలహాదారు యాద విద్యాసాగర్, ఉపాధ్యక్షులు సింగారపు రాజు, జాయింట్ సెక్రటరీ, ఎండి నజీరుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి ఉస్మాన్ అలీ, అకాడమిక్ కన్వీనర్ ఆర్ అశోక్ కుమార్, ప్రొఫెషనల్ కన్వీనర్ ఆర్ మాధవి, స్పోర్ట్స్ కన్వీనర్ ఎండి ఖలీల్, సోషల్ కన్వీనర్, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి, సభ్యులు ఎస్ డి సమీర్, టి వెంకటేశ్వర్లు, ఎండి గౌస్ పాషా, ఎస్ మురళి, బండి అవినాష్లు పాల్గొన్నారు.

# కొందరు లీడర్లచే రోడ్ల పనులు ప్రారంభం

**- కొందరికి ప్రాధాన్యత.. మరికొందరికి అన్యాయం**

**- స్థానిక నేతలకు సమాచారం లేదని ఆరోపణ**

**- పార్టీ కోసం పనిచేసిన లీడర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపణ**



**తొలి అక్షరం/ నర్సింహులపేట, సెప్టెంబర్12:** ఇటీవల భారీ వర్షాలు, వరదలు వల్ల నర్సింహులపేట మండలంలో పలు రహదారులు తెగిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. అందులో భాగంగా మండలంలోని రామన్నగూడెం, కౌసల్యదేవిపల్లి గ్రామాలలో ఆర్ అండ్ బీ అధికారులు పనులు చేయిస్తున్నారు. ఈ పనులను కొందరు లీడర్లచే పనులు ప్రారంభించడంతో స్థానిక నాయకులు వారిపై మండిపడుతున్నారు. దీంతో స్థానిక నేతలకు కనీసం సమాచారం ఇవ్వడం లేదని, పనులు చేస్తున్న లీడర్లను అక్కడక్కడ అడ్డుపడుతున్నట్లు సమాచారం. ఇటీవల ఓ మండల పార్టీ లీడర్ తో పలు గ్రామాలకు చెందిన స్థానిక నేతలు వాగ్వ్యాదానికి దినట్లు పలువురు కార్యకర్తలు ఆరోపించడం విశేషం. ఇంతకాలం పార్టీ కోసం పనిచేసిన నాయకులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కొందరికే ప్రాధాన్యత ఇస్తున్నారని వారు ఆరోపించారు. ఆర్ అండ్ బి రోడ్లకు పనులు చేసే ముందు స్థానిక నాయకులను కలుపుకొని పనులు చేస్తే బాగుండునని పలువురు కార్యకర్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. కానీ ఇలాంటివి ఏమీ జరగకుండానే కొందరు లీడర్లు పనులు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో స్థానిక నేతలను కలుపుకొని పనులు చేయాల్సి ఉండగా, అలాంటిదేమీ కనిపించకపోవడంతో స్థానిక నేతలు ఆ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అంశంపై ఆర్ అండ్ బి అధికారులను సంప్ర దించగా.. టెండర్లు పిలిచి పనులు ప్రారంభించామని, ఇటీవల రామన్నగూడెం రోడ్డు పనులు పూర్త య్యాయని, కౌసల్యదేవిపల్లిలో పనులు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రోసిడింగ్ అంటూ ఏమీ ఉండదని పనులన్నిటికి కలిపి గ్రాండ్స్ రూపంలో బిల్లులు విడుదల చేస్తామని ఆయన తెలిపారు. సదర్ లీడర్లు రోడ్డు పనులన్నీ చేశాక బిల్లులు తీసుకుంటారా..? అనే ప్రశ్న మండల కార్యకర్తలలో అనేక అనుమానాలు కలుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు పనులు చేసేటప్పుడు నేతలకే ఇవ్వాలి తప్ప, మండల పార్టీలో కొందరికే ప్రాధాన్యత కల్పించడం ఏంటని.? వివిధ గ్రామాల కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇలాగే కొనసాగిస్తే స్థానిక సంస్థ ఎన్నికలలో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు లీడర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మండల కేంద్రంలో గీత కార్మికులకు అవగాహన సదస్సు

**- కాటమయ్య కిట్లతో గీత కార్మికులకు ప్రాణ రక్షణ**

**- జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్**

**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్12:** ప్రభుత్వం అందించే కాటమయ్య రక్షణ కిట్లతో గీత కార్మికులకు ప్రాణ రక్షణ ఉంటుందని బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి,జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ కిరణ్ నాయక్ అన్నారు.గురువారం మండలం కేంద్రంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లపై మూడు మండలాల గ్రామాలు పెద్దముప్పారం,రాంపురం, వంతడపల,నర్సింహులపేట గ్రామాలకు సంబంధించిన గౌడన్నలకు అవగాహన మరియు శిక్షణ శిబిరాన్ని జిల్లా సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.గీత కార్మికుల తాటి వనంలో శిక్షకులచే రక్షణ చర్యల గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే కాటమయ్య రక్షణ కిట్లతో గీత కార్మికులు ప్రమాదవశాత్తు తాటిచెట్ల పైనుంచి కింద పడకుండా ఆరు రకాల పరికరాలు ఉండే క్లిప్పులు, హ్యాండిల్స్,స్లింగ్ బ్యాగు,లెగ్ లూప్ వంటివన్నీ ఎక్కేందుకు అందిస్తుందని అన్నారు.శిక్షకులచే తాటి చెట్టు ఎక్కి గీత కార్మికులకు రక్షణ చర్యల గురించి వివరించారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శిక్షణ పూర్తయిన తర్వాత కిట్లను అందజేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు సర్కిల్ ఎక్సైజ్ ఎస్ఐ తిరుపతి,గీత కార్మికుల జిల్లా అధ్యక్షుడు ఎమ్మగాని వెంకన్న,రాష్ట్ర కమిటీ సభ్యుడు గునిగంటి మోహన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,మండల అధ్యక్షుడు దోనికెన రామన్న,గ్రామ సొసైటీ అధ్యక్షుడు గాడిపెల్లి రవి,గుండగాని లింగన్న,వేముల ముత్తయ్య,కోటగిరి రవి,గంధసిరి రమేష్,శామకూరి వెంకన్న,శామకూరి నర్సయ్య,గుండగాని ఎల్లగౌడ్,మొగాలగాని పురుషోత్తం,ఈరగాని ముత్తయ్య, గండి ప్రభాకర్,సమ్మెట రమేష్, గందసిరి సారయ్య,గండి సతీష్,గండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎసీఎఫ్ క్రీడల బహుమతులు అందజేత



**తొలి అక్షరం/పాపన్నపేట,సెప్టెంబర్12:** నేటి ఓటమి రేపటి విజయానికి నాంది అని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో గురువారం జరిగిన ఎసీఎఫ్ క్రీడల బహుమతి ప్రధాన ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు ఆటల్లో ఓడిన విద్యార్థులు పట్టు వదలకుండా విజయం కోసం కృషి చేయాలని,ఎప్పడు కూడా తమ లక్ష్యాన్ని మధ్యలో విడిచిపెట్ట వద్దని సూచించారు. నిరంతర శ్రమతో సమాంతర రేఖలను కూడా కలుపొచ్చని చెప్పారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు అర్కెల గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని, పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో వడ్డించారు. మాజీ కాంగ్రెస్ నాయకులు రాజు,రాజశేఖర్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్ధన్ రెడ్డి, విక్కివినోద, ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంతప్ప,ఆకుల శ్రీ ను, ఆవుల గోపాల్ రెడ్డి, శ్రీకాంత్రెడ్డి, గౌస్,డీలర్ శ్రీను, నరేందర్, గౌడ్,నీటలాక్షప్ప, రాంరెడ్డి, హెచ్ఎం మహేశ్వర్,టీచర్లు నాగరాజు,అంజాగౌడ్,వీఇటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే దాడులా ప్రజాపాలనంటే ఇదేనా?

**- కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం**

**- బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపంగు వీరన్న**




**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్12:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని గృహనిర్బంధంలో ఉంచి అరికెపూడి గాంధీ గుండాలతో దాడి చేయిస్తారా? ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపంగు వీరన్న పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనంటే ఇదేనా.? ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై న్యాయపరంగా పోరాడుతున్నందునే కౌశిక్ రెడ్డిని టార్గెట్ చేశారని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ప్రజా ప్రతినిధులపై దాడులు చేయించడమా? అని ఆయన ప్రశ్నించారు. ప్రశ్నిస్తే చాలు ప్రభుత్వం దాడులకు తెగబడుతోందనీ, కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలను కచ్చితంగా రాసిపెట్టుకుంటామని హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఇంతకంటే పెద్ద ప్రతిఘటన తప్పదని ఆయన స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సబ్ కలెక్టర్ని కలిసిన టివైజెఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు

**తొలి అక్షరం/మిర్యాలగూడ,సెప్టెంబర్12:** మిర్యాలగూడ నూతన సబ్ కలెక్టర్ ని టివైజెఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు టివైజెఎఫ్ తరుపున నోటేబుక్స్,పెన్నులు అందజేశారు టివైజెఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి లు బంధనకంటి శంకర్,జడ సైదులు యాదవ్ ఉపాధ్యక్షుడు పుట్టలమధు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందే విదంగా,జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు,తోట మహేష్, ,శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో రైతు కూలి మృతి

**తొలి అక్షరం/తిరుమలయపాలెం,సెప్టెంబర్12:** వ్యవసాయ పనులు చేస్తుండగా గుండెపోటుతో మరణించిన సంఘటన తిరుమలాయపాలెం మండలం వెదుళ్ళ చెరువు గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలం వెదుళ్ళ చెరువు గ్రామానికి చెందిన పులుగుజు రాములు (40)తండ్రి పేరు వెంకన్న వ్యవసాయ భూమిలో పొలం పని చేస్తుండగా ఒకసారిగా స్పృహ తప్పి కింద పడిపోవడంతో కుటుంబ సభ్యులు తిరుమలా యపాలెం ప్రభుత్వ దావకానకు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు నిర్ధారించారు.



# వినాయక విగ్ర నిర్వాహకులకు దిశ నిర్దేశం చేసిన తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.జగదీష్




**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్12:** గణపతి నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలని తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. జగదీష్ గురువారం నిర్వహించిన గణేష్ నవరాత్రుల నిర్వాహన కమిటీ సభ్యులతో తొర్రూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... గణపతి నవరాత్రి ఉత్సవాలకు డీజే, సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించకూడదని అన్నారు.అదే విధంగా ఏలాంటి గొడవలు,కొట్టుకోవడం,మేము అంటే మేము అనే విధంగా చేయకుండా, శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. గణపతి నిమజ్జనం అందరూ ఒకేసారి 16వ తారీఖున చేయాలని రేప్,ఎల్లుండి అని చెప్పకుండా అందరూ ఒకే రోజు వేయాలని అన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, సిగరెట్స్, మద్యం లాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య కమీషనర్ శాంతి కుమార్ దంతాలపల్లి ఎస్ ఐ పిల్లల రాజు, నెల్లికుదురు ఎస్ ఐ రమేష్, పెద్దవంగర ఎస్ ఐ క్రాంతి కిరణ్, నరసింహుల పేట ఎస్ ఐ సురేష్, పోలీస్ సిబ్బంది నిర్వాక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో పాపం పిల్లలు..చదువు భారం మాదే

**- మూడు వేలు ఆర్థిక సాయం**

**- భవిష్యత్‌కు భరోసా కల్పించిన ఉపాధ్యాయులు**

**- నిరుపేద విద్యార్థుల కోసం అరాటపడిన ఉపాద్యాయులు**

**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్12:** చిన్న తనంలో తండ్రిని కోల్పోయిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన ఇద్దరి పిల్లల భవిష్యత్ అగమ్యగోచరంలో పడిన స్థితి చూసి తమకు విద్యనేర్పిన గు రువులు చలించి పోయారు. వారి భవిష్యత్ చదువుల కోసం భరోసా కల్పించి న సంఘటన నెల్లికుదురు మండలం మునిగల వీడు గ్రామం



లో నెలకొన్నది. వివరాల్లోకి వెళ్ళితే.. మునిగలవేడు గ్రామానికి చెందిన ధర్మారపు ఎల్లయ్య అకాల మృతి చెందడం వలన వారి కుటుంబం భార్య మమత కుమార్తెలు కీర్తన వయసు ఎనిమిది సంవత్సరాలు కరుణ వయసు 7 సంవత్సరాలు గల చిన్నపిల్లల తన కన్న తండ్రి మరణించి నందున వారిని పోషణ తన తల్లికి కడు బారమై నందున గ్రామ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రవీందర్ ఉపాధ్యాయులు వెంకటయ్య సుధాకర్ యుగంధర్ రహిమత్ ఉపాధ్యాయురాలు ఆకుటుంబానికి తమ వంతు సహాయంగా పెద్ద మనసు చేసుకొని ఆ పిల్లలకు ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు పిల్లలకు కావలసిన బుక్స్ నోట్స్ బ్యాగ్స్ చదువుకు సంబంధించిన మెటీరియల్ మేము అందిస్తామని ఆ పిల్లలకుబరోసా నిచ్చారు. కుటుంబానికి భరోసానిస్తూ మూడురూపాయలు ఆర్థికంగా సహాయం అందజేసి భవిష్యత్తు పిల్లలకు తాము అండగా ఉంటామనిహామీ ఇచ్చారు.పాఠశాల హెచ్ ఎం రవీందర్ మాట్లాడుతూ చిన్న తనంలో తండ్రిని కోల్పోయిన వారు ఎప్పటికీ చదువుకు ఆటంకం కలుగా కూడదని వారికి భవిష్యత్తులో అన్ని విధాలా అదుకొంటామని ఆ కుటుంబాని ఒదారుస్తు భరోసా కల్పించారు.కుటుంబాన్ని సందర్శించిన వారిలో ఇసం పల్లి సైదులు ఈసంపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకుడికి గణిత శాస్త్ర విజ్ఞానంలో డాక్టరేట్ పురస్కరణ



**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్12:** మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఖమ్మం రూరల్ మండలం, ఎం. వెంకటయపాలెం చెందిన కందుల నరసింహారావు కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ డిగ్రీని పొందారని ప్రిన్సిపాల్ టీ. జీవన్ కుమార్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నర్సింహారావు పీహెచ్డీ పరిశోదనల థీసిస్ ను " స్టడీ అఫ్ డిస్పర్సీవ్ బిహేవియర్ ఆఫ్ వేవ్స్ అండ్ వైబ్రేషన్స్ ఇన్ డిఫరెంట్ ఎలాస్టిక్ సాలిడ్స్" అనే అంశం పై సమర్పించారని తెలిపారు. వారు కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, గణితశాస్త్ర విభాగం ప్రొఫెసర్ కె. సోమయ్య పర్యవేక్షణలో తన పరిశోదనను విజయవంతంగా పూర్తి చేశారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా నర్సింహారావు ను ప్రిన్సిపాల్ టీ. జీవన్ కుమార్ , అకడమిక్ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, సహాయ ఆచార్యులు వెంకయ్య, డి.వెంకటరమణ,సేత్రం,బి. సురేంద్ర రెడ్డి మేఘమాల.వరలక్ష్మి, వెంకన్న, లక్ష్మణ్, రవి మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు.

## ఆర్ ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న క్లాసికల్ డ్యాన్స్ - జానపద నృత్య పోటీలు



**తొలి అక్షరం/మానుకోట, సెప్టెంబర్ 12:** మానుకోట జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఎదురు బజారు ఆర్ ఎస్ ప్లాజా రేసు సత్తి రెడ్డి - మరియు గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో క్లాసికల్ డ్యాన్సులు మరియు జానపద నృత్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.15-09-2024 వ రోజు సాయంత్రం 6 గంటల నుండి పై కార్యక్రమం నిర్వహించబడును.పై కార్యక్రమంలో నృత్య జానపద కళాపోషణ కలిగిన మరిపెడ మండల పరిధి అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అలాగే ఆసక్తి కలిగిన యువతి యువకులు కార్యక్రమంలో పాల్గొనాలి అనుకునేవారు గురువారం12-09-2024 నుండి 14-09-2024 వరకు పాల్గొనే వారి పేర్లను రిజిస్టర్ చేసుకొనవలెను.సంప్రదించ వలసిన మొబైల్ నెంబర్లు 9948456873 రేసు సత్తి రెడ్డి,9949610481 వెంకన్న టీచరుకు పోన్ చేసి మీ పేర్లను నమోదు చేయించుకోగలరు.ఈ పాల్గొన్న వారికి ప్రథమ బహుమతి 3116/- ౦ షీల్డ్,ద్వితీయ బహుమతి 2116/- ౦ షీల్డ్,తృతీయ బహుమతి 1116/- షీల్డ్, నగదు ఇచ్చి ప్రోత్సహించేదరు ఆసక్తిగల వారికందరికీ ఇదే ఆహ్వానం ఇట్లు ఆర్ ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ మరిపెడ బంగ్లా.

# సచిన్ రికార్డును ఆంగ్లేయులు అధిగమిస్తే మంచిదా?

**- మైకేల్ వాన్ పై సునీల్ గవాస్కర్ ఫైర్**



ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్‌ను కొనియాడుతూ ఆ దేశ మాజీ ఆటగాడు మైకేల్ వాన్ చేసిన వ్యాఖ్యలను భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్రంగా తప్పుపట్టాడు. టెస్టు క్రికెట్‌కు ఇప్పుడు వచ్చిన దుస్థితి ఏంటని ప్రశ్నించాడు. ఓ ఆంగ్లేయుడు సచిన్ రికార్డును అధిగమిస్తే సుదీర్ఘ ఫార్మాట్ ఎలా మెరుగవుతుందని భావిస్తున్నారని మండిపడ్డాడు. "గత 50 ఏళ్ల అనుభవంతో నేను ఓ విషయం చెప్పగలను. తమ జట్టు రాణించప్పుడు భారత అభిమానులే కాదు, ఏ జట్టు అభిమానులు అయినా నిశ్శబ్దంగా ఉంటారు. విదేశాల్లో భారత్ బాగా రాణిస్తున్నప్పుడు అక్కడ శబ్దాలు వినిపిస్తుంటే, అది చాలా దూరం ప్రయాణించిన భారతీయుల మద్దతు అని అర్థం. అంతేకానీ అక్కడి స్థానికులు కాదు. దీని గురించి వ్యాఖ్యాతలు, మీడియా ఎవరైనా ఈసారి మాట్లాడితే.. తమ జట్టు మద్దతుదారులు ఎందుకు రాలేదని మనం ప్రశ్నించాలి" "భారత్‌పై చేసే విమర్శలకు మనం దూకుడుగా సమాధానం చెప్పాలి. అలా చెబితేనే వాళ్లకు అర్థమవుతుంది. టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు, సెంచరీలు సాధించిన సచిన్ టెండూల్కర్ రికార్డును జో రూట్ అధిగమిస్తే టెస్టు క్రికెట్‌కు మంచిదని ఇటీవల ఎవరో చెప్పడం నేను విన్నాను. టెండూల్కర్ రికార్డు సాధించినప్పుడు, ఇప్పుడు.. టెస్టు క్రికెట్‌లో ఏం తేడా ఉంది? ఓ ఆంగ్లేయుడు ఈ రికార్డు సాధిస్తే టెస్టు క్రికెట్ ఎలా మెరుగవుతుంది? మాకు చెప్పండి. ఇది ఏ విధంగా మంచిది? కాస్త దయతో మాకు జ్ఞానోదయం చేయండి" "కొన్ని విచిత్ర కారణాలతో టెస్టు క్రికెట్‌ను బీసీసీఐ ప్రోత్సహించట్లేదని విదేశాల్లో అభిప్రాయం ఉంది. ఇది హాస్యాస్పదమైన భావన. ప్రతి సీజన్‌లో భారత్ స్వదేశంలో లేదా విదేశాల్లో అరడజనుకు పైగా టెస్టు మ్యాచ్‌లు ఆడుతోంది. ఐపీఎల్ భారీ విజయాన్ని సాధించడంతో బీసీసీఐ టెస్టు క్రికెట్‌ను ఆదరించట్లేదని విదేశీ మీడియా చేసే ప్రచారంలో వాస్తవం లేదు" "ఇక జూన్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది. దీనికి లార్డ్స్ వేదిక కానుంది. గత రెండు సార్లు మేం ఈ డిక్లరేషన్ విన్నాం. కానీ ఫైనల్‌కు ఇంగ్లండ్ చేరుకోలేదని తెలిసిన తర్వాత టైటిల్ పోరు వేదిక సౌతాంప్టన్ లేదా ఓవల్‌కు మారుతుంటుంది. ఇప్పుడు ఇంగ్లండ్ విజయాలు సాధిస్తుంది. ఫైనల్‌కు చేరే అవకాశాలు ఉన్నాయి. ఫైనల్ లార్డ్స్ అన్నారు కదా. పాత సామెత చెప్పినట్లుగా.. ఢిల్లీ (లార్డ్స్) అభి దూర్ హై" అని గవాస్కర్ పేర్కొన్నాడు.

# నూతన తహసీల్దార్‌ను కలిసిన మాలమహానాడు నాయకులు



**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్ 12:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల తహసిల్దారుగా విధులు నిర్వహించినటువంటి తేళ్ల శ్రీనివాసరావు ఇటీవలే పదవి విరమణ పొందిన తర్వాత నూతన తాహసిల్దార్‌గా చంద్ర రాజేశ్వర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన మాలమహాడు మహబూబాద్ జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య, మహబూబాద్ జిల్లా యూత్ నాయకులు అనపర్తి వీరన్న, దాట్ల గ్రామ అధ్యక్షులు గులగట్టు సత్తయ్య తదితరులు కలిసినారు.

# ఉత్సాహంగా మహా అన్న ప్రసన్న కార్యక్రమం

**- హిందూ సంప్రదాయానికి ప్రతీక**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్12:** గణపతి నవరాత్రి ఉత్సవ మండపాల దగ్గర గణపతి భక్తులు భక్తి శ్రద్ధలతో రుచి కర వంటలు చేసి,గణ నాధుడికి సమర్పిస్తుంటారు.దానిలో భాగంగా ఇనుగుర్తి గ్రామం లోని కూటికంటి యాకయ్య ఇంటి వద్ద ఉన్న శ్రీ గణేష్ కమిటీ మెంబెర్ లు,మహిళలు స్వచ్ఛందంగా వంట పనులు చేసి భక్తులకు మహా అన్న ప్రసన్నం చేశారు.ఈ గణపతి దగ్గర ప్రతీ సంవత్సరం 1000 మందికి సరిపడా భోజనం తయారు చేస్తారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు పరుపాటి యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సంప్రదాయం భవిష్యత్తు తరాలకు అందించేలా మా ప్రయత్నం ఎప్పటికి ఉంటుందని,ఇలాంటి కార్యక్రమాలు మాలో ఐక్యతను పెంచుతాయని తెలియచేసారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుర్ర ఉప్పలయ్య, పరుపాటి రవీందర్ రెడ్డి,పరుపాటి రామన్న ,నాళ్ళం సుధాకర్,పరుపాటి యాకన్న,ఉమ్మగాని మల్లయ్య,అనుమాండ్ల కృష్ణారెడ్డి,బుర్ర జంపయ్య,గండు రమేష్, కందునూరి సారయ్య,కూటికంటి సారయ్య,పరుపాటి దేవేందర్,గండు శ్రీను,కొడకండ్ల మోహన్ రెడ్డి,బుర్ర సారయ్య,బొమ్మెర వెంకన్న ,వేముల నాగయ్య,కూటికంటి వెంకన్న ,గండు అజయ్,బుర్ర మధు,బుర్ర సందీప్ లతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్ఎంపి పి.ఎం. పి.వైద్యుల నిరసన విజయవంతం

**తొలి అక్షరం/చెన్నారావుపేట,సెప్టెంబర్12:** మండల కేంద్రం లో వివిధ గ్రామాల నుంచి ప్రజలు మరియు గ్రామీణ వైద్యుల మండల డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. గ్రామీణ వైద్యులు ఆపద లో ప్రథమ చికిత్స చేయడం ప్రజల శ్రేయస్సుకు మంచిది అని తహసిల్దార్ కి విన్నవించారు.అయితే ఆర్.ఎం.పి, పి.ఎం.పి లపైటి.ఎస్.ఎం.సి. మరియు, డి.ఎం. హెచ్ ఓ దాడులు నిర్వహించడం తో నిరసనగా 9నుండి12.వరకు నాలుగు రోజులు పూర్తిగా ప్రథమ చికిత్సబంద్ ని విజయవంతంగా నిర్వహించడం జరిగిన ది అయితే గ్రామాల్లోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు ఊరిలో ఉంటూ తమకు చిన్నాచితక రోగాలకు గ్రామీణ వైద్యులను ప్రథమ చికిత్స చేస్తూ ప్రాణనష్టాలను తగ్గి స్తూవచ్చేవారు అలా చేయడం చట్టరీత్యా నేరం అనడం బాధాకరమని,ప్రజలు వీదుల్లోకి వచ్చి అర్హత గల డాక్టర్స్ మాత్రమే వైద్యం చేయాలి అని అంటే గ్రామీణ ప్రాంతంలో 24 గంటలు వైద్య సేవలు అందించగలరా?వారు అందించ లేని కారణంగానే ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అని ఆ ఇబ్బంది నుంచి బయటపడడం కోసం గ్రామీణ వైద్యులు. ప్రథమ చికిత్స చేసి వారి ప్రాణాలని కాపాడేవారని వారి వల్ల కానీ పక్షంలో పెద్ద ఆసుపత్రికి పంపించేవారు తెలియజేశారు గ్రామీణ వైద్యులు లేకుంటే గ్రామీణ ప్రజానీకం తీవ్ర ఇబ్బంది పడతారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు కాబట్టి ఉన్నత అధికారులు దీనిపై మరొక్కసారి ఆలోచన చేసి ప్రజలకు పరిష్కారాన్ని ఆలోచించే విధంగా చేయాలని కోరుతున్నామన్నారు.డిప్యూటీ తహసిల్దార్ రజిని మరియు రవి.గ్రామీణ వైద్యులు ప్రజలు పాల్గొన్నారు.



# సెయింట్ తెరిస్సా హైస్కూల్లో గణపతి ఉత్సవ మహా అన్నదాన కార్యక్రమం






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)సెప్టెంబర్12:** మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలను విద్యార్థి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులు అంతా కలిసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సమాజం యొక్క ఆవశ్యకతను మరియు సమసమాజ నిర్మాతలుగా పాఠశాలలోనే చోటు చేసుకుంది కనుక సమాజాన్ని మరియు విద్యార్థులను ఏకంగా ప్రతి ఒక్క సామాజిక ఆవశ్యకతను పాఠశాలలో కూడా మమేకం చేస్తున్నటువంటి ఏకైక విద్యాసంస్థ సెయింట్ తెరిసా హై స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ చల్లా మమతరెడ్డి-చల్లా యాకుబ్ రెడ్డి లు పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు గణపతి నవరాత్రిలో భాగంగా మహాన్నదన్న కార్యక్రమాన్ని పురస్కరించుకొని వినాయక నిమజ్జనం కార్యక్రమం కొనసాగించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయున మండలం స్పెషల్ ఆఫీసర్ సదానందం,మరియు నెక్కొండ ఏవో నాగరాజు నవరాత్రి ఉత్సవాలను ఉద్దేశించి పాఠశాలలో సమాజాన్ని ఏకం చేసే ఇలాంటి కార్యక్రమాలు సమ సమాజాన్ని నిర్మించేటటువంటి నిర్మాతలకు సమాజంలో ఉపయోగపడతాయని చెప్పి కొనియారడం జరిగింది. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన సెయింట్ తెరిసా హై స్కూల్ఉపాధ్యాయునీఉపాధ్యాయులు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ఈ యొక్క కార్యక్రమానికి సహకరించడం జరిగింది.

# దేవర మూవీ సెన్సార్ పూర్తి

## 2 గంటల 57 నిమిషాల 58 సెకన్ల రన్‌టైమ్




ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన చిత్రం 'దేవర'. పార్ట్ 1 ఈ నెల 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. నిడివి: 2 గంటల 57 నిమిషాల 58 సెకన్లు. ఇటీవల బాక్సాఫీసు ముందుకొచ్చిన పలు చిత్రాల నిడివి దాదాపు 3 గంటలు ఉండటం గమనార్హం. కంటెంట్ బాగుంటే రన్‌టైమ్ ఎంతున్నా ప్రేక్షకుల ఆదరణ దక్కుతుందనే విషయాన్ని 'కల్కి' (180.56 నిమిషాలు), 'సరిపోదా శనివారం' (2: 50 గంటలు)లాంటి చిత్రాలు మరోసారి నిరూపించాయి. 'జనతా గ్యారేజ్' తర్వాత ఎన్టీఆర్– కొరటాల శివ కాంబోలో తెరకెక్కిన సినిమా కావడంతో ముందు నుంచీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. విజువల్స్ అద్భుతంగా ఉంటాయని, చివరి 40 నిమిషాలు సినిమాలో హైలైట్ అంటూ ముంబయిలో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ అంచనాలు రెట్టింపు చేశారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి వస్తున్నారు. సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. నార్త్ అమెరికాలో అత్యంత వేగంగా టికెట్ల ప్రీ సేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచిన సంగతి తెలిసిందే. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన తొలి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది.

# రాజమౌళి సినిమాతోనే హిందీలోకి మహేశ్ ?



మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో ఓ భారీ ప్రాజెక్ట్ రూపొందనున్న సంగతి తెలిసిందే. 'ఎస్ఎస్ఎంబి29'గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమాను పాన్ ఇండియా సినిమాగా తీసుకు రాబోతున్నారు. దీంతో ఈ సినిమాతోనే నేరుగా హిందీలో అడుగు పెట్టాలని నటుడు మహేశ్ బాబు భావిస్తున్నట్లు సమాచారం. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన సినిమాల విషయంలో మహేశ్ చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. రాజమౌళి ప్రాజెక్ట్‌తో మహేశ్ పాన్ వరల్డ్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో బాలీవుడ్ వెండితెరపై ఈ సినిమాతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరించాలని ఆయన ఫిక్స్ అయ్యారట. అందుకే 'ఎస్ఎస్ఎంబి29' విడుదలయ్యే వరకు తన గత చిత్రాలను హిందీలోకి డబ్ చేసి థియేటర్‌లలో రిలీజ్ చేయొద్దని నిర్మాతలను కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మహేశ్ నేరుగా ఏ హిందీ సినిమాలోనూ నటించలేదు. దీంతో బాలీవుడ్‌లో ఇదే తన తొలి చిత్రమవుతుందని ఆసక్తిగా ఉన్నారు. అందుకే అక్కడి ఆడియన్స్‌ను అలరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను ప్రకటించినప్పటి నుంచి అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు. పండగలకు, మూవీ యూనిట్‌లో వాళ్ల పుట్టిన రోజులకు దీని నుంచి ఏమైనా అప్‌డేట్ ఇస్తారేమో అని ఆశపడ్డారు. అయితే రాజమౌళి మాత్రం సినిమాకు సంబంధించిన ఏ విషయాన్ని బయటకు రానీయకుండా జాగ్రత్త పడుతున్నారు. సినిమాలో ప్రతి సన్నివేశం పర్‌ఫెక్ట్‌గా వచ్చేంతవరకూ విశ్రమించని జక్కన్న.. ఈ ప్రాజెక్ట్ విషయంలో మరింత శ్రద్ధపెట్టారట. 'ఆర్ఆర్ఆర్' తర్వాత తెరకెక్కిస్తున్న చిత్రం కాబట్టి ఆ అంచనాలను దృష్టిలో పెట్టుకునే ప్రతిదాన్ని ప్లాన్ చేస్తున్నారు. అందుకే ప్రీ ప్రొడక్షన్ పనులను కూడా దగ్గరుండి చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. లోకేషన్స్, నటీనటుల ఎంపిక తదితర విషయాల్లో ఆయన ఎక్కడా రాజీ పడకూడదని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ కారణంతోనే సినిమా అప్‌డేట్స్ ఆలస్యమయ్యే అవకాశం ఉందని టాక్. ఈ ఏడాది చివరి నాటికి సినిమాకు సంబంధించిన పనులు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కొత్త సంవత్సరంలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక అప్‌డేట్ వెలువడుతుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. తన సినిమాల గురించి ప్రెస్ మీట్ పెట్టి అప్‌డేట్స్ ఇవ్వడం రాజమౌళికి అలవాటు. మహేశ్ మూవీ విషయంలోనూ ఇదే పద్ధతిని అనుసరించాలని భావిస్తున్నారు.





నెపోటిజం ఈ పదం సినిమా రంగంలో ఎక్కువగా వినిపిస్తుంటుంది. తమ సినిమా ప్రచారంలో భాగంగా ఇంటర్వ్యూల్లో పాల్గొన్న నటులకు తరచూ దానిపై ప్రశ్న ఎదురవుతుంటుంది. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ దీనిపై స్పందించారు. ఎలాంటి సినీనేపథ్యం లేకుండా పరిశ్రమకు వచ్చిన రకుల్.. టాలీవుడ్, బాలీవుడ్‌లలో స్టార్ హీరోల సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ, తన కెరీర్‌లో నెపోటిజం కారణంగా ఎన్నో అవకాశాలు కోల్పోయినట్లు తాజాగా తెలిపారు. ఏ విషయం గురించైనా నిర్మొహమాటంగా మాట్లాడే రకుల్.. బంధుప్రీతిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పరిశ్రమలో నెపోటిజం ఉన్నమాట వాస్తవం. నేను దీని కారణంగా అవకాశాలు కోల్పోయాను. అవి నాకు దక్కలేదని బాధ పడలేదు. ఆ సినిమాలు నన్ను ఉద్దేశించినవి కాదని ముందుకుసాగాను. నా తండ్రి సైన్యంలో పనిచేసేవారు. ఆయన సలహాలు, అనుభవం నాకు ఎన్నో నేర్పాయి. చిన్నచిన్న వాటి గురించి ఆలోచించను. అవకాశాలు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం' అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు.

# సినిమా రంగంలో నెపోటిజం.. నిజమేనంటున్న రకుల్

# ఎమ్మీ వేదికపై సందడి చేయనున్న తొలి భారతీయుడు..




సినీ ఇండస్ట్రీలో అవార్డులు అంటే ఎటువంటి క్రేజ్ ఉందో అందరికీ తెలుసు. ఎన్నో పేర్ల మీద వచ్చే ఈ అవార్డులు పలు విభాగాలలో సినీ సెలబ్రిటీలకు అందిస్తారు. అన్ని అవార్డులు ఒకేతయితే ఎమ్మీస్ అవార్డ్స్ కి ఉన్న ప్రత్యేకత మరొక ఎత్తు. అయితే ఈసారి జరగబోయే ఈ అవార్డు ఫంక్షన్ లో మరొక ప్రత్యేకత ఉంది.. అదేమిటంటే తొలిసారిగా ఒక భారతీయుడు ఈ అవార్డు ఫంక్షన్ కి హోస్ట్ గా వ్యవహరించబోతున్నాడు. ఇండియన్ స్టాండప్ కమెడియన్ గా తన కెరీర్ మొదలుపెట్టి ఇప్పుడు ఎంతో ప్రతిష్టాత్మకమైన 2024 ఇంటర్నేషనల్ ఎమ్మీకు హోస్ట్ గా మారాడు వీర్. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం ఇతని గురించే చర్చిస్తోంది. ఈ విషయాన్ని ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ బుధవారం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఇటువంటి ప్రతిష్టాత్మకమైన ఈవెంట్ కు ఆతిథ్యం ఇవ్వనున్న తొలి భారతీయుడిగా వీర్ పేరు మారుమోగుతోంది. ఎమ్మీ అవార్డులు ఈసారి నవంబర్లో న్యూయార్క్ వేదికగా అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి. ఈ అవకాశం పై స్పందించిన వీర్..ఇటువంటి ఛాన్స్ దక్కడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్టు పేర్కొన్నాడు. ఇక సోషల్ మీడియాలో ఇతనికి ఎంతోమంది అభినందనలు తెలియజేశారు. వీటిపై స్పందిస్తూ'మీరు కురిపిస్తున్న ఈ అభిమానానికి ఎంతో గౌరవంగా భావిస్తున్నాను..'అంటూ పోస్ట్ పెట్టాడు. వీర్.. అదేనండి వీర్ దాస్ తన కెరీర్ ను ఒక స్టాండ్ కమెడియన్ గా ప్రారంభించి మెల్లిగా నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు.. అతను స్వదేశంలోనే కాకుండా విదేశా వేదికలపై కూడా పలు ప్రదర్శనలు ఇచ్చాడు.'ఢిల్లీ బెల్లీ', 'గో గోవా గాన్','బద్మాష్ కంపెనీ'వంటి హిందీ చిత్రాల ద్వారా తన కామెడీతో ,మంచి పర్ఫామెన్స్ తో ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాడు. 'వీర్ దాస్: అబ్రాడ్ అండర్‌స్టాండింగ్' , ' వీర్ దాస్: ఫర్ ఇండియా', 'ల్యాండింగ్' వంటి నెట్‌ఫ్లిక్స్ కామెడీ స్పెషల్స్ అతనికి అంతర్జాతీయంగా గుర్తింపు తీసుకువచ్చాయి. 2023లో 'వీర్ దాస్: ల్యాండింగ్' అనే వెబ్ షోలో అతని కామెడీ కి ఎమ్మీ అవార్డు కూడా వచ్చింది. దీంతో ఎమ్మీ అవార్డును అందుకున్న మొదటి భారతీయ కమెడియన్గా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇదిగో ఇప్పుడు వీటన్నిటి పుణ్యమా అంటూ గత సంవత్సరం ఏ అవార్డు అయితే అందుకున్నాడు ఇప్పుడు ఈ ఇయర్ అదే అవార్డు ఫంక్షన్ కి హోస్ట్ గా వెళ్తున్నాడు.

# గీతరచయిత గురుచరణ్ కన్నుమూత

తెలుగు సినీ పరిశ్రమలో విషాదం. ప్రముఖ తెలుగు సినీ గీత రచయిత గురుచరణ్ (77) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇవాళ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఇక గురుచరణ్ మరణవార్త తెలుసుకున్న సినీ పరిశ్రమ దిగ్భ్రాంతికి లోనైంది. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నారు.గురుచరణ్ అసలు పేరు మానాపురపు రాజేంద్రప్రసాద్. ప్రముఖ దర్శకుడు మానాపురపు అప్పారావు, నటి ఎంఆర్ తిలకం దంపతుల కుమారుడు ఇతను. గురుచరణ్‌కు చిన్ననాటి నుంచే సినిమా పాటలు రాయడం అంటే ఆసక్తి ఉండడంతో ఆత్రేయ దగ్గర శిష్యరికం చేశాడు. అనంతరం దాదాపు దాదాపు రెండు వందలకు పైగా సినిమా పాటలు రాశారు. రౌడీ గారి పెళ్లాం లోని బోయవాని వేటుకు గాయపడిన కోయిల, అల్లుడుగారు సినిమాలోని ముద్దబంతి నవ్వులో మూగబాసలు లాంటి పాటలు అప్పట్లో సూపర్ హిట్‌గా నిలిచాయి.

